GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 8-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## గురుకుల పాఠశాలలో అధికారుల నిర్లక్ష్య వైఖరికి బలవుతున్న విద్యార్థుల భవిష్యత్తు

- హాస్టల్లో లైట్లు ఫ్యాన్లు రేఖ పనిచేయక విద్యార్థుల అవస్థలు.
- నాసిరకమైన భోజనంతో...విద్యార్థుల గోస
- ఉపాధ్యాయుల కొరత వసతుల లోపం
- తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ పరిగి నియోజకవర్గం ఇంచార్జి ఆకాష్ నాయక్ డిమాండ్

6లో

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి...మరొకరికి గాయాలు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన నూతనకల్ మండల పరిధిలోని ఎర్రపహాడ్ క్రాస్ రోడ్డులోనీ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పెదనేమిల గ్రామానికి చెందిన కాసోజు మురళి,జంగం లాజర్ పనిమీద పోలుమల్లకు వెళ్లి తిరిగి పెదనెమిల కు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎర్ర పహాడ్ క్రాస్ రోడ్డులో గుర్తుతెలియని వాహనం బలంగా ఢీ కొనడంతో కాసోజు మురళి,జంగం లాజర్ కు తీవ్రగాయాలు కావడంతో గమనించిన ప్రయాణికులు 108కు సమాచారం అందించారు.అంబులెన్సు లో సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మురళి మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు,గాయాలైన లాజర్ చికిత్స పొందుతున్నారు.కాసోజు మురళి మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.


## పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి.

**ఎస్పీ రోహిత్ రాజు**

**లక్ష్మిదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 07:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మి దేవీపేట పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు .అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది వృత్తిపరమైన మరియు వ్యక్తిగత సమస్యలను ఎలాంటివి తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రమణారెడ్డి, చంద్రశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

- మహాదేవ్ పూర్ వైన్స్ నుండి అక్రమ మద్యం విక్రయాలు
- వాడవాడలా.. 'బెల్టు షాపులు'
- మామూళ్ళ మత్తులో సంబంధిత అధికారులు



## అక్రమ మద్యం విక్రయాలకు కేరాఫ్ మహాదేవ్ పూర్

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి**

జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని వైన్ షాప్ అక్రమ మద్యం రవాణాకు కేంద్ర బిందువుగా మారింది. సంబంధిత ఎక్సైజ్ సిబ్బంది మామూళ్ల మత్తులో ఉండి వైన్ షాప్ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు దీంతో అక్రమ మద్యం విక్రయాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.ధిక ధరలకు బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి, దీని వెనుక అధికారిక వైన్‌షాపుల నిర్వాహకులు మరియు ఎక్సైజ్ అధికారుల ప్రమేయం ఉందని ఆరోపణలు ఉన్నాయి. బెల్ట్ షాపుల నిర్వాహకులు ఎక్కువ లాభాలు సంపాదించడం కోసం,



2లో

# అక్రమ మద్యం విక్రయాలకు కేరాఫ్ మహాదేవ్ పూర్

అ అధికారిక ధరల కంటే అధిక ధరలకు మద్యం అమ్ముతారు. ఈ అక్రమ అమ్మకాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, ముఖ్యంగా విద్యార్థులపై ప్రభావం పడుతుంది. కొంతమంది బెల్ట్ షాపుల నిర్వాహకులు అధికారిక వైన్‌షాపుల యజమానులు మరియు ఎక్సైజ్ అధికారుల ప్రమేయంతోనే ఈ వ్యాపారం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ బెల్ట్ షాపుల వల్ల ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బెల్ట్ షాపులను తొలగించి, కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు**

మహాదేవ్ పూర్ మండలంలో ఉన్న బెల్ట్ షాపుల పైన చర్యలు తీసుకోవాల్చిన సంబంధిత అధికారులే మామూళ్ళ మత్తులో ఉంటే మరి బెల్ట్ షాపులు తీసేది ఎవరని మండలంలోని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 25 గ్రామపంచాయతీలు ఉండగా . అందులో సుమారు 32 గ్రామాలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో 5 నుండి 10 బెల్ట్ షాపులు నడుపుతున్నారు. ఈ బెల్ట్ షాపులకు వైన్ షాపుల నుండి వారే తీసుకొని వెళ్లి ఇస్తారు. అయితే ఒక బాటిల్ పైన 20 నుండి 30 రూపాయలు అధికంగా వసూలు చేస్తారు. బెల్ట్ షాపువారు మరో 20 రూపాయలు పెంచి మొత్తం 40నుండి 50 రూపాయలు అధికంగా అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు.

**అధికారుల కనుసన్నల్లోనే అధిక ధరలకు మద్యం విక్రయాలు**

ఈ విషయంపై ఎక్సైజ్ అధికారులకు ఎవరైనా గ్రామస్తులు తెలియజేస్తే వెంటనే అధికారుల నుండి వైన్ షాపు యజమానికి ఫోన్ పోతుంది. అంటే దీన్ని బట్టి ఎక్సైజ్ అధికారులకు, బెల్ట్ షాపు నిర్వాహకులకు ఎంతటి అనుబంధం ఉందో వారి వద్ద నుంచి వీరు ఎంత మాత్రం మామూలు అందుతున్నాయో అర్థం అవుతుంది. పగలంతా కష్టపడి సాయంత్రం మద్యం పుచ్చుకొనే అలవాటు ఉన్న వారు ఒక కోటర్ పై 50రూపాయలు అధికంగా చెల్లించి కొంటున్నారు. కూలి చేసుకొని సంపాదించేవారి నుండి అధిక మొత్తంలో సొమ్ము చేసుకుంటున్న ఇది ఏది పట్టనట్లు నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై తీవ్రస్థాయిలో విమర్శలు కుమ్మరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతస్థాయి అధికారులు చర్యలు తీసుకొని బెల్ట్ షాపులను అదుపు చేసి మద్యం నియంత్రణను అరికట్టాలని మండలంలోని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## ఇసుక క్వారీలపై కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన శ్రీసీతారామ సొసైటీ సభ్యులు

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 07 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కె.కొండాపురం గ్రామానికి చెందిన ఇసుక రాంప్ శ్రీ సీతారామ సొసైటీ సభ్యులు మా సొసైటీ కి న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షురాలు లావణ్య మాట్లాడుతూ శ్రీ సీతారామ ఇసుక సొసైటీ రిజిస్ట్రేషన్ అయి ఆరు నెలల గడుస్తు న్నా నేటికీ మా సొసైటీ కి ఇసుక ర్యాంపును కేటాయించలేదన్నారు. గత రెండు వారాల క్రితం ఎటువంటి అనుమతి పత్రాలు లేని రిజిస్ట్రేషన్ లేని సొసైటీకి ఇసుక క్వారీని అధికారులు అప్ప గించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. కొందరు వర్గాలుగా ఏర్పడి గుత్తేదారులు వంత పాడుతూ అధికారులతో పావులు కదుపుతూ ఇసుక క్వారీని తమకు కాకుండా చేయాలని చూస్తూన్నారన్నారు. గుత్తేదారులు వారి స్వార్థ ప్రయోజనాల కొరకు మా గిరిజనుల మధ్య చిచ్చు పెట్టి వర్గాలుగా విభజిస్తున్నారన్నారు. రిజిస్ట్రే షన్ చేయబడిన సొసైటీకి కాకుండా రిజిస్ట్రేషన్ కానీ సొసైటీకి అధికారులు ఇసుక క్వారీని కేటాయించడం పై రిజిస్ట్రేషన్ అయిన శ్రీ సీతారామ సొసైటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అన్ని అనుమ తులు ఉన్న మా సొసైటీ కి ఇసుక ఇసుక క్యారీని అప్పగించి మాకు న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. రెండు వారాల కిందట అక్రమ మార్గంలో సరైన పత్రాలు లేకుం డా రిజిస్ట్రేషన్ చేసుకున్న సొసైటికి కేటాయిం పులు చేశారని ఆరోపించారు. మా సంఘంపై ఉద్దేశపూర్వకంగా లేనిపోని అభాండాలు వేస్తూ ఎంక్వైరీల పేరుతో ఇబ్బందులు పెడుతున్నా రని, మా సొసైటికి అన్ని అర్హతలు ఉన్నా గుత్తే దారుల కనుసన్నల్లో అధికారులు పనిచేస్తూ మాకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. సొసైటీకి రాజీనామా చేసిన అన్ని పత్రాలు ఉన్నప్ప టికీ రెండు సంఘంలో కొనసాగుతు న్నా మని తప్పుడు పత్రాలు ద్వారా ఇసుక క్వారీ మాకు కాకుండా చేయాలని చూస్తు న్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీముత్యాలమ్మ ఇసుక క్వారీ పాలక వర్గం రిజిస్ట్రేషన్ లో కె.కొండాపురంతో పాటు అన్నారం గ్రామాల పేరుతో చేశారని,కానీ రెవెన్యూ పంచాయతీలు వేరువేరుగా ఉన్నాయన్నారు. గుత్తేదారులకు అధికారు లకు లోబడి కె.కొండాపురం గ్రామానికి చెందిన మా సొసైటీని కాదని ఇతర గ్రామాలకు చెంది ప్రభుత్వం ఉద్యోగం చేస్తున్న వాళ్ళను సభ్యులుగా చూపిస్తూ రిజిస్ట్రేషన్ చేశారని కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇసుక ర్యాంపుల ఎంక్వైరీ కోసం వచ్చిన అధికా రిని ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమకు అన్యా యం చేశారని పేర్కొన్నారు. ఇసుక క్వారీలలో మాకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వినతిపత్రం అంద జేశారు. జిల్లా కలెక్టర్ సాను కూలంగా స్పందిస్తూ,సమస్య పరిష్కా రానికి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వెంకటనర్సమ్మ, జయలక్ష్మి, భారతి, నాగలక్ష్మి, యర్రమ్మ, నర్సమ్మ, వెంకటర మణ, భద్రమ్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.






## కార్తీక్ రెడ్డి వాఖ్యలకు కొనసాగింపే అందెల వ్యాఖ్యలు

**అవసరాల కోసం పార్టీలు మారే నాయకులము కాము**

**అవినీతి బాగోతం అంతా బయటపెడతాం**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి పై కార్తీక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కొనసాగింపు గానే అందెల మాట్లాడారని తెలిపిన బడంగ్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి. ఈ విషయంపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి నేతలు మాట్లాడుతూ చిన్న చిన్న పనులకే శిలాఫలకాలతో ప్రారంభోత్సవాలు తప్ప ఈ ప్రాంత అభివృద్ధికి పెద్ద ప్రాజెక్టులపై పూర్తిగా నిర్లక్ష్యం వహించారని దీనిపైనే భారతీయ జనతా పార్టీ తరఫున నిరంతరం పోరాటం చేస్తున్నామని అందులో భాగంగానే రేడియల్ రోడ్డు అభివృద్ధి కోసం పోరాటం చేశామని, ఈ మధ్యనే చేవెళ్లలో జరిగిన రోడ్డు ఘటనపై చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిపై కార్తీక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రస్తావించిన అందెల వ్యాఖ్యలపై మాట్లాడిన స్థానిక బిఆర్ఎస్ నేతలకు కార్తీక్ రెడ్డి వ్యాఖ్యలు తప్పు అని తెలుసుకోవడానికి 24 గంటల పైగా సమయం పట్టిందని, కార్తీక్ రెడ్డి వ్యాఖ్యలకు ఎమ్మెల్యేకు ఏం సంబంధం అని మాట్లాడిన మీరు ఎంపీపై కార్తీక్ రెడ్డి వ్యాఖ్యలను మీరు ఎందుకు ఖండించలేదని, బడంగ్పేట్ కార్పొరేషన్ లో జరిగిన అవినీతిపై ఎన్నోసార్లు పత్రిక ముఖంగా ధర్నా రూపంలో తెలిపిన కూడా వాటిపై ఏనాడు వివరణ ఇవ్వలేదని, బిజెపి నాయకులు అవసరాల కోసం పార్టీలు మారే వారు కాదని, అధికారంలో ఉన్నా లేకపోయినా సిద్ధాంతం కోసం ఒకే పార్టీలో పని చేస్తున్నామని భారతీయ జనతా పార్టీ ఎప్పుడు ఒక వ్యక్తి కోసం పనిచేయదని వ్యవస్థ బాగు కోసమే పనిచేస్తుందని రాబోయే రోజుల్లో నియోజవర్గం అభివృద్ధి కోసం మరింత పోరాటం చేస్తామని తెలిపారు.

## మాయల పకీరు మనిషి : బాలు కత్తుల

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 07(క్రైమ్ మిర్రర్):**

నీలోని నాలోని మనిషి ఒక్కడే
కానీ నవరసాలు పండించే నటకిరిటి మనిషి..
ఈ మాయా లోకంలో సందర్భానుసారం
లెక్కకు మించిన వేషాలు వేయగలడు మనిషి..
ఏ పూటకు ఆ పూట వేషం కట్టగల మహా జాతకుడు మనిషి...
మాటకైనా మానవత్వానికైనా మాయల పకీరు మనిషి..
మాటలతోనే కోటలు నిర్మించగల మేస్త్రిరి మనిషి...
ఎత్తుకు పైఎత్తు వేయగలిగే వ్యూహకర్త మనిషి..
అవసరానికి అబద్ధం అనవసరానికి నిజం
పలికే మాటకిరి మనిషి..
కలలోనైనా ఇలలోనైనా
ఊహకు రంగులు అద్దగలడు మనిషి...
తలుచుకుంటే
మొక్కవోని దీక్ష పెట్టుకుంటే
సాధించి చూపగలడు మనిషి..
అటు నింగికి
ఇటు నేలకి నిచ్చెన వేసి
ఆకాశ పుంతలు తొక్కించగలడు మనిషి..
నీలోని నాలోని
ఈ మరో మనిషీ.



# కాటేదాన్ దక్కన్ శబరి పీఠం నుంచి శబరిమలకు సువర్ణ భూమి మహా పాదయాత్ర ప్రారంభం"

- సుప్రసిద్ధ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో 11వ తేదీన 18వ మహాపడి పూజ
- వేముల వెంకటేష్ నారికేళ గురుస్వామి వెల్లడి.

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** దక్కన్ శబరి పీఠంగా భక్తులచే ప్రసిద్ధిగాంచిన కాటేదాన్ మణికంఠ హిల్స్ లోని శ్రీ అయ్యప్ప దేవాలయం నుంచి కేరళలోని శబరిమలకు సువర్ణభూమి మహా పాదయాత్ర ఈ నెల 8వ తేదీన ప్రారంభం అవుతుందని ఆలయ ఫౌండర్ సభ్యులు వేముల వెంకటేష్ గురుస్వామి తెలిపారు. తాను 18వ సంవత్సరం అయ్యప్ప మాలాధారణ చేసిన శుభ సందర్భంగా నారికేళ గురుస్వామిగా ఈ నెల 11వ తేదీన మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహింస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆదివారం కాటేదాన్ శ్రీ అయ్యప్ప ఆలయం నుంచి సువర్ణభూమి మహా పాదయత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మాలాధారణ చేసిన స్వాములు ప్రత్యేక పూజల అనంతరం నడక యాత్ర ప్రారంభిస్తారని,11వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలోని కందూర్ లో గల సుప్రసిద్ధ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగాణంలో 18వ మహాపడి పూజ ఉంటుందన్నారు. ఆయా కార్యక్రమాలలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ టి.





ప్రేమ్ దాస్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సానెం శ్రీనివాస్ గౌడ్, దక్కన్ శబరి పీఠం అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు సంరెడ్డి ప్రమోద్ రెడ్డి, ప్రతినిధులు రాము గౌడ్, అర్థం శ్రీనివాస్ గుప్త, సంకూరి జయప్రకాష్ నేత, పులిజాల వివేకానంద నేత, సంతోష్ గుప్త, నర్సిరెడ్డి, సారంగ రవికుమార్ తో పాటు సానెం నర్సింగ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, టి.ప్రేమ్ గౌడ్, అశోక్ సాగర్, బాస శ్రీనివాస్ నేత, గట్టయ్య, పాము శేఖర్, సంకూరి శ్రీకాంత్ నేత తదితరులు పాల్గొంటారని వేముల వెంకటేష్ నారికేళ గురుస్వామి పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో మహా పాదయాత్ర ప్రారంభ పూజ తోపాటు 18వ మహా పడిపూజ కార్యక్రమాలకు హాజరై ఆ అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు......

# యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి

- పలు వివాహ వేడుకలకు హాజరు...
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్.నవంబర్ 07. క్రైమ్ మిర్రర్:** యువత ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని స్వశక్తితో వాటిని సాధించేలా కష్టపడాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో శ్రీ సితార ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా ప్రారంభించి మాట్లాడుతూ... నేటి యువత అవకాశాలను సృష్టించుకుంటూ స్వయం ఉపాధి పొందేలా వ్యాపారాలు ప్రారంభించడం అభినందనీయం అన్నారు. అనంతరం శంషాబాద్ లోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ నెంబర్ 2 లో మునుగోడు మాజీ శాసనసభ్యులు ఉజ్జిని యాదగిరి రావు సోదరుడి కుమార్తె వివాహానికి, అలాగే చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వివిఎం గార్డెన్ లో జరిగిన కాంగ్రెస్ నాయకులు పెద్ద గోని రాఘవేందర్ గౌడ్ బామ్మర్ది ఈదులకంటి సంపత్ వివాహానికి, తంగడపల్లి రోడ్డు లోని కళాశ్రీ ఫంక్షన్ హాల్లో జరిగిన తెలంగాణ జానపద గాయకుడు సుక్క రాంనర్సయ్య సోదరుడి వివాహ మహోత్సవం వంటి పలు శుభ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట మునుగోడు ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బత్తుల విప్లవ కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






# ఎమ్మార్పీఎస్ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ

**చౌటుప్పల్.నవంబర్ 07. క్రైమ్ మిర్రర్:** భారత దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీ ఆర్ గవాయి మీద జరిగిన దాడిని నిరసిస్తూ నవంబర్ 17 వ తేదీన మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం లక్షలాది మంది ప్రజలతో ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా మహా ధర్నా కార్యక్రమం ఉంటుందని



ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలో భారత రాజ్యాంగాన్ని గౌరవించే ప్రజాస్వామిక వాదులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. గవాయి మీద జరిగిన దాడి భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. కాబట్టి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు,నాయకులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 07(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో స్థానిక వెంకటేశ్వర గార్డెన్ లో చౌటుప్పల్ మండలం మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊదరి రాకేష్ మాదిగ సోదరి కవిత వివాహ వేడుక జనగాం గ్రామానికి చెందిన గొందిగళ్ళ శ్రీకాంత్ తో జరిగింది.ఈ వివాహ వేడుకల్లో హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండలం పత్రిక విలేకరులు డాక్టర్ ఆర్.బి.రాములు,బోయ అనిల్,గోసుకొండ లింగయ్య,గొసుకొండ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గీత కార్మికునికి పెన్షన్లు అందజేయాలి : సురిగి చలపతి

- తహాశీల్దార్ కు గీత కార్మికులు మెమొరాండం అందజేత

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** గీత కార్మికుల న్యాయపరమైన డిమాండ్



లు నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కమిటీ ఆధ్వర్యములో పలు డిమాండ్లు , సమస్యల అంశాలతో తహసిల్దార్ నరేష్ కు మెమొరాండం అందజేశారు..సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సురిగి చలపతి మాట్లాడుతూ 13 కోట్ల ఎక్స్గ్రేషియా బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలన్నారు.. గీతా కార్మికులందరికీ వృత్తి రక్ష కవచాలు పంపిణీ చేయాలన్నారు.బొమ్మరగొని లాలూ,చాపల శ్రీను,వనం వెంకన్న,ఈదులకంటి కైలాస్,అయితగోని లింగస్వామి, నరసింహ పాల్గొన్నారు..

# వందేమాతర సామూహిక గీతాలాపన

**చౌటుప్పల్. నవంబర్ 07. క్రైమ్ మిర్రర్:** వందేమాతర గీతం రచించి 150 ఏళ్లు ఐన సందర్భంగా రాచకొండ కమీషనర్ అఫ్ పోలీస్ సుధీర్ బాబు సూచనల మేరకు శుక్రవారం చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ లు జాతీయ రహదారిపై ట్రాఫిక్ సిబ్బంది, వాహనదారులతో, విద్యార్థులతో కలిసి ట్రాఫిక్ సిఐ విజయమోహన్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు వందేమాతర గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వందే మాతర గీతం ఆలపిస్తున్నంత సేపు వాహనదారులందరూ తమ తమ వాహనాలను నిలిపి వందే మాతర గీతం ఆలపించి తమ గౌరవాన్ని, దేశభక్తిని చాటి చెప్పారు.





# రోడ్డు ప్రమాదంలో పల్వనూర్ కి చెందిన బిటెక్ విద్యార్థి మృతి

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 07:** రోడ్డు ప్రమాదంలో పల్వనూర్ గ్రామానికి చెందిన బిటెక్ విద్యార్థి గొల్ల వంశీ(22) మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గురువారం అర్ధ రాత్రి తెల్లవారుతే శుక్రవారం నాడు 12:50 నిమిషాలకు ఈ సంఘటన చోటుచేసుకుంది. వంశీ తన మోటార్ సైకిల్ కి పెట్రోల్ పోయించుకోవడానికి వెళ్ళాడని కుటుంబ సభ్యులు చెప్పారు. 15 నిమిషాల తర్వాత, పాల్వనూర్ చౌరస్తాలో దౌల్తాబాద్ వైపు నుండి వస్తున్న ఒక కొత్త లారీ నంబర్ %ూ్రా 23 ుజ% 37 డ్రైవర్ తన లారీని అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి వంశీని ఢీకొట్టాడు. వంశీతో పాటు వెనుక సీటులో ఉన్న వేణు కూడ ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో వంశీ అక్కడికక్కడే తలకు, కాళ్ళకు తీవ్ర రక్త గాయాలై మరణించాడు. వెనుక సీటులో ఉన్న వేణు అలియాస్ శ్రీనుకు తలకు, ఎడమ భుజానికి తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. అతన్ని వెంటనే 108 అంబులెన్స్‌లో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుండి వేరే ఆసుపత్రికి తరలించినట్లు తెలియజేశారు. ఈ విషయం వినగానే, మృతుని కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి వెళ్ళారు. పల్వనూర్ గ్రామ గేటుకు ఎదురుగా, దౌల్తాబాద్ నుండి సంగారెడ్డికి వెళ్లే బి.టి. రోడ్డుపై వంశీ రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉన్నా కొడుకును చూసి సోక సంద్రంలో మునిగి పోయాడు మృతిని తండ్రి. ఈ సంఘటనతొ పల్వనూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# రోడ్లమీద చిత్తవేయకుండా ప్రజలలో అవగాహన కల్పించాలి

**ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, నవంబర్ 07 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్, గురుగోవింద్ సింగ్ నగర్ లలో డ్రైనేజీ లైన్ పుడుకపోయి డ్రైనేజి నీరు రోడ్డుపైన పొంగుతుదన్న విషయాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జిహెచ్ఎంసి సిబ్బందితో ఎయిర్ టెక్ యంత్రం సహాయంతో పూడికను తీయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉందని అన్నారు. చెత్తను రోడ్ల మీద లేదా బిల్డింగ్ ల మధ్యలో వేయడం వల్ల మీరు మీ పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి.. మీరందరు మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్తా, పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలను కోరారు. సిబ్బంది, కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, రాందాస్ గౌడ్, యాదగిరి, సంగమేష్, రాజుగౌడ్, సత్యరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్ లో 'వందే మాతరం' 150 ఏళ్ల సంస్మరణోత్సవం

- నేటికీ దేశ కీర్తిని, ఐక్యతను పెంపొందిస్తున్న మన జాతీయ గేయం వందేమాతరం
- జాతీయ గేయాన్ని దేశభక్తికి శాశ్వత చిన్నంగా నిల్చలా చేసింది బంకించంద్ర ఛటర్జీ
- బాలానగర్ సిఐ నర్సింహా రాజు



**బాలానగర్, నవంబర్ 07 (క్రైమ్ మిర్రర్) :** జాతీయ గేయం 'వందేమాతరం' 150వ సంస్మరణ కార్యక్రమాన్ని బాలానగర్ పోలీస్ స్టేషన్ లో సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి సీఐ 'వందే మాతరం' పూర్తి గేయాన్ని సాముహికంగా ఆలపించారు. అనంతరం బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ 2025తో వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయ్యాయని, స్వాతంత్ర్యోద్యమానికి స్ఫూర్తినిచ్చి.. నేటికీ దేశ కీర్తిని, ఐక్యతను పెంపొందిస్తున్న చిరతరమైన ఈ గేయానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్మరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మన జాతీయ గేయం 'వందే మాతరా'న్ని 1875 నవంబరు 7న అక్షయ నవమి శుభ వేళ బంకించంద్ర ఛటర్జీ రచించారని.. బలానికి, శ్రేయస్సుకు, దైవత్వానికి స్వరూపంగా మాతృభూమిని కీర్తించే ఈ గేయం.. దేశ ఐక్యత, ఆత్మగౌరవ స్ఫూర్తికి కవితాత్మక వ్యక్తీకరణ అనతికాలంలోనే ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా నిలిచిందన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా మున్నూరు కాపు కాపు ఆత్మీయ సమావేశం

- హాజరైన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, నవంబర్ 07 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. గురువారం మోతినగర్ కమ్యూనిటీ హాల్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా మోతి నగర్ కమ్యూనిటీ హాల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని గెలిపించటానికి బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మున్నూరు కాపు, కాపు ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, విశిష్ఠ అతిధి గా జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ బీజేపీతో కలసి జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయం సాధించేందుకు అన్ని స్థాయిల్లో కృషి చేస్తోంది. ఈసారి ఉమ్మడి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన కో ఆర్డినేటర్లు, ప్రెసిడెంట్లు, జనసేన నాయకులు, కార్యకర్తలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- చట్టబద్ధమైన దంపతులకు మాత్రమే గదులు ఇవ్వాలి
- కూకట్ పల్లి లాడ్జి మేనేజర్ల కు కూకట్ పల్లి సిఐ కె వి సుబ్బారావు సూచనలు

**కూకట్ పల్లి, నవంబర్ 07 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జ్ ఓనర్స్ కి మేనేజర్లు కు కూకట్ పల్లి సీఐ కె వి సుబ్బారావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారికి, వారికి సహరించిన వారికి శిక్ష తప్పదని తెలిపారు. లాడ్జీలకు వచ్చే కస్టమర్ల పూర్తి వివరాలు, వారి ఐడి ప్రూఫ్ తీసుకోవాలని తెలియపరిచారు. అసాంఘిక కార్య కలపాలకు ఇవ్వమని ఎవరైనా ఇబ్బంది పెడితే తమ దృష్టికి తేవాలని తెలిపారు. పలు లాడ్జీలపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, లాడ్జి మేనేజర్లకు హెచ్చరికలు జారీ చేశారు. నిజమైన దంపతులు, చట్టబద్ధ కస్టమర్ల వివరాలు పరిశీలించి మాత్రమే గదులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, లాడ్జి ఓనర్లు, మేనేజర్లు పాల్గొన్నారు.





# అసలైన ఓట్ చోరీ కాంగ్రెస్ పార్టీయే

- మోదీ ఓట్ చోరీ కాదు 140 కోట్ల మంది దిల్ చోరీ.
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** భారత జాతీయ ఎన్నికల కమిషనర్ గారిని ఉద్దేశించి మీరు ప్రశాంతంగా ఉద్యోగ విరమణ చేయలేరని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక వాద్రా చేసిన వ్యాఖ్యలు భారతదేశంలో బయోత్పాతాన్ని సృష్టించే విధంగా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఓట్ చోరీ కాదని 140 కోట్ల ప్రజల హృదయాన్ని చూరగొన్నారని ఎన్నికలు రాగానే కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యం రాజ్యాంగం గుర్తుకొస్తాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.రాజ్యాంగాన్ని జేబులో పెట్టుకొని ప్రజాస్వామ్యం,రాజ్యాంగం ప్రమాదంలో పడిందని మైనారిటీలు ప్రమాదంలో ఉన్నారని రిజర్వేషన్లు ప్రమాదంలో ఉన్నాయని హిందీ భాషను రాష్ట్రాలపై బలవంతంగా రుద్దడం వలన ప్రాంతీయ భాషలు ప్రమాదంలో పడ్డాయని దుష్ప్రచారం చేసి ఇప్పుడు కొత్తగా మీ ఓటు ప్రమాదంలో పడిందని ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వం కలిసి మీ ఓటును దొంగిలిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని కానీ ఇవన్నీ ఏవీ ప్రమాదంలో పడలేదని ప్రమాదంలో పడింది 65సంవత్సరాలు దేశాన్ని పాలించిన నెహ్రూ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రమాదంలో పడబోతుందని తెలుసుకొని దేశప్రజల దృష్టిని మరల్చుడానికి ఓటు చోరీ అంటూ రోడ్లపై తిరుగుతిన్నారని పేర్కొన్నారు.స్వాతంత్రానంతరం నెహ్రూ కాలం నుండి అసలైన ఓటు చోరీ కి పాల్పడింది నెహ్రూ కుటుంబ సభ్యులేనని విమర్శించారు.1947 సంవత్సరంలో మొదటి సారిగా ప్రధానమంత్రి ఎన్నికకు రాజ్యాంగ పరిషత్ లోని 15 ఓట్లకుగాను 12ఓట్లు సాధించిన సర్దార్ పటేల్ ప్రధాన మంత్రి కాకుండా ఒక్క ఓటు వచ్చిన నెహ్రూ ప్రధాన మంత్రి అయి ఓటు చోరికి పాల్పడ్డారని అన్నారు. తర్వాత అడ్డదారిలో గెలిచిన ఇందిరాగాంధీ నియామకం చెల్లదని అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇస్తే తీర్పును కాలరాసి అత్యవసర పరిస్థితి ప్రకటించి ఓటు చోరికి పాల్పడ్డారని అన్నారు.1968లో సోనియా వివాహం జరిగితే 16 సంవత్సరాల వరకు భారత పౌరసత్వం తీసుకోలేదని కాని 1983లో జరిగిన ఎన్నికల్లో సోనియా ఓటు వేసి ఓటు చోరికి పాల్పడిందని పీవీ నరసింహ రావు ప్రధాన మంత్రి అయ్యక జరిగిన బల ప్రదర్శనలో పార్లమెంటు సాక్షిగా ఎంపీలను కొనుగోలు చేసి డబ్బుల సూటుకేసులు మార్చుకొని ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసి ఓటు చోరికి పాల్పడింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు.2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో 100నియోజకవర్గాల్లో ఓటు చోరీ జరిగింది అని చేస్తున్న ప్రచారం అది నిజమే అయితే కాంగ్రెస్ పార్టీ గెలిచిన 99 పార్లమెంటు నియోజకవర్గాలతో పాటు హైద్రాబాద్ నుండి గెలిచిన అసదుద్దీన్ నియోజవర్గాల్లో మరియు కర్ణాటకలోని నంజెగౌడ ఎన్నిక చెల్లనేరదు కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును ఒప్పుకొని కాంగ్రెస్ పార్టీ ఓటు చోరీకి పాల్పడినట్లు రాహుల్ గాంధీ ఒప్పుకోవాలని అన్నారు. బిజెపి ఓటు చోరికి పాల్పడేది అయితే వాజపేయి గారు ఒక్క ఓటు తేడాతో ప్రధాన మంత్రి పీఠాన్ని వదులుకునే వారు కాదనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తెరగాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భారతదేశాన్ని ధర్మ సత్రంగా మార్చి పాకిస్థాన్,ఆఫ్గనిస్తాన్, బంగ్లాదేశ్ ల నుండి వచ్చిన రోహింగ్యాలకు అక్రమ చొరబాటుదారులకు ఓటు హక్కు కల్పించి ఓటు బ్యాంకుగా మార్చుకుందని ఆరోపించారు.ఆపరేషన్ సింధూర్ ను పాక్ విదేశాంగ మంత్రి ఒప్పుకున్న రాహుల్ ఒప్పుకోలేదని ఇప్పుడు నేపాల్ లో జరిగిన సంఘటన భారత్ లో జరిగే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించడం శత్రుదేశాలకు మద్దతు తెలిపే విధంగా ఉన్నాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి నాయకులకు గ్యారంటీ వారంటీ అయిపోయిందని అందుకే మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

## భారతీయ సంస్కృతిని కాపాడడంలో భారత్ వికాస్ పరిషత్ కీలక పాత్ర




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ క్విజ్ పోటీలు నిర్వహించారు. లార్డ్స్ గ్రూప్ లోని అన్ని బ్రాంచీలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యార్థుల పాటల పోటీ ఆసక్తికరంగా జరిగింది. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోటీలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప, లార్డ్స్ వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడడంలో భారత్ వికాస్ పరిషత్ పాత్ర కీలకమైనదని, విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారిలో ఆత్మవిశ్వాసం నింపడం చాలా ముఖ్యం, క్విజ్ పోటీ వల్ల విద్యార్థులలో ఆలోచనా విధానంలో వేగం మరియు ఖచ్చితత్వం బలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, భారత్ వికాస్ పరిషత్ తెలంగాణా ప్రాంత కార్యదర్శి ఇంచార్జి రామకృష్ణ ఆచార్య, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మహిళల చైతన్యంతోనే సమృద్ధ భారత్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ లో విద్యా భారతి అఖిల భారతీయ శిక్ష సంస్థ అనుబంధ సంస్థ శ్రీ సరస్వతి శిశు మందిర్, బడంగ్పేట్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సప్తశక్తి సంగం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమృద్ధ భారత్ సాధనకు అవసరమైన సప్తశక్తులను జాగృతం చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రసంగకర్తలు ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడంలో మహిళల బాధ్యతను నొక్కిచెప్పారు. సమాజ అభివృద్ధి, సాంస్కృతిక విలువల పరిరక్షణ, విద్యా శక్తి, ఆర్థిక స్వావలంబన వంటి అంశాల్లో మహిళలు ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ శిశు మందిర్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని సప్తశక్తుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.




## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చిలుకల శ్రీనివాస్ యాదవ్



**చౌటుప్పల్. నవంబర్ 07. క్రైమ్ మిర్రర్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా పోటీ చేస్తున్న వల్లాల నవీన్ యాదవ్ కి మద్దతుగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నుంచి యాదవ సంఘం జాతీయ ఉపాధ్యక్షు డు చిలకల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తండూ ఉపేందర్ యాదవ్, చౌటుప్పల మండల యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మెండే బుచ్చయ్య యాదవ్, యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గంగనబోయిన వెంకటేష్ యాదవ్ , మండల యాదవ సంఘం ఉపాధ్యక్షులు గజ్జి పాండు యాదవ్ , యాదవ్ సంగం మండల ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహా యాదవ్, యాదవ సంఘం మండల నాయకులు అవిశెట్టి నరసింహా యాదవ్ లు ప్రచార కార్యక్రమంలో పాల్గొని భారీ మెజార్టీతో గెలుపొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలో ఏకశిలా పర్వతంపై వెలసిన శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామిని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ కుల్కచర్ల మండల రెవెన్యూ అధికారి మనోహర్ చక్రవర్తితో కలిసి శుక్రవారం దైవదర్శనాన్ని చేసుకున్నారు. స్వామివారి ఆశీస్సులు వారి కుటుంబం పై ఉండాలని అర్చకులు పాండు శర్మ వారిని ఆశీర్వదించారు. పాంబండ ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి దైవదర్శనానికి వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ను శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవీందర్ ఖాజా వారి సిబ్బంది ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# బిర్సా ముండా ఒక గొప్ప స్వతంత్ర సమరయోధుడు

- గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప
- కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో బిర్సా ముండా జయంతి ఉత్సవాలు..



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** ఆదివాసి గిరిజన జాతి నాయకుడు బిర్సా ముండా గొప్ప స్వతంత్ర సమరయోధుడని గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల కొత్తపల్లి ప్రధానోపాధ్యాయులు బసప్ప సూచించారు.వికారాబాద్ జిల్లా,చౌడాపూర్ మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి పిలుపు మేరకు కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప ఆధ్వర్యంలో బిర్సా ముండా (బిర్సా భగవాన్)భారతీయ ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు బిర్సా ముండా జయంతి ఉత్సవాలు పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిర్సా ముండా జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు బసప్ప మాట్లాడుతు బిర్సా ముండా గిరిజన జాతికి చెందినవాడని,19వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్,ఝార?ండ్ ఆటవిక ప్రాంతాల్లో బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడని అన్నారు.22 ఏళ్ల వయసు ( 1897) లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించారు. తద్వారా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడని కొనియాడారు. ఆయన గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో చిత్రపటం ఉండడం గొప్ప విషయమని,ఈ విధంగా సత్కరింపబడిన గిరిజన జాతి ఏకైక నాయకుడు బిర్సా ముండా అని తెలిపారు. ఆయన జయంతి ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో అధికారుల నిర్లక్ష్య వైఖరికి బలవుతున్న విద్యార్థుల భవిష్యత్తు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన గురుకుల విద్యాసంస్థలు నేడు సమస్యల కోరల్లో చిక్కుకొని ఉన్నాయనే పరిస్థితి నెలకొంది. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని బండవెల్కిచర్ల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది.ఈ పాఠశాలను ఏఐఎస్ఎఫ్ (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) పరిగి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆకాష్ నాయక్ శుక్రవారం సందర్శించారు.విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ఎన్నో ఏళ్లుగా అనేక సమస్యలు పరిష్కారం లేకుండా కొనసాగుతున్నాయని విద్యార్థులు ఆయనకు వారి గోడు తెలియజేశారు.విద్యార్థులు మాట్లాడుతూ,హాస్టల్లో గదులలో విద్యుత్ లైట్స్ సరిగా లేవు, ఫ్యాన్స్ పనిచేయవని,మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించడం లేదని, నాణ్యమైన భోజనం అందించకుండా చాలా సార్లు తక్కువ క్వాలిటీ భోజనం అందిస్తున్నారని ఆకాష్ కు వివరించారు. అంతేకాక పాఠశాల సిబ్బంది కొందరు మమ్మల్ని వ్యవసాయ పనులు చేయించేందుకు బలవంతం చేస్తున్నారని బాధ వ్యక్తం చేశారు. పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్, బయోసైన్స్ టీచర్,,మ్యాథ్స్ టీచర్ క్లాస్ అర్థం కావడం లేదు పోస్టులు కొరత ఉన్నాయని విద్యార్థులు తెలిపారు. ఈ పరిస్థితుల్లో ఉత్తమ విద్య ఎలా కొనసాగుతుంది అని ప్రశ్నర్థకంగా మారింది. గతంలో ఉన్నత అధికారులు స్థానిక ఎమ్మెల్యే సందర్శించి తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ నేటికి అమలుకు నోచుకోలేదని విద్యార్థులు అసహనం వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఆకాష్ నాయక్ మాట్లాడుతూ...విద్యార్థులకు మంచి వాతావరణం, సరైన సదుపాయాలు, నాణ్యమైన భోజనం అందించడం ప్రభుత్వ బాధ్యత కానీ ఇక్కడ పరిస్థితి పూర్తి గా భిన్నంగా ఉందని,చూడగానే నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్టుగా స్పష్టంగా కనిపిస్తోంది వారు అసహనం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల కొరత,ఆహార నాణ్యత లేకపోవడం, విద్యార్థులతో వ్యవసాయ పనులు చేయించడం వంటి అంశాలు తీవ్రంగా ఖండించదగ్గ విషయాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులు వెంటనే ఈ నెలకొన్న అంశాలను పరిగణలోకి తీసుకోని పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. హాస్టల్, పాఠశాల వసతులను మెరుగుపరచి విద్యార్థులు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గురుకులం విద్యా వ్యవస్థ అనాధ ఆశ్రమంలాగా దిగజారాయని అన్నారు. విద్య శాఖ మంత్రి లేకపోవడం వలన విద్య వ్యవస్థ రాష్ట్రంలో బలహీన పడింది అని ఆవేదన వ్యక్తం చేసారు.తల్లిదండ్రులు విశ్వాసంతో పంపిన పిల్లలు ఇలాంటి పరిస్థితుల్లో ఉంటే, ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉంది అని బావిస్తున్నారు. విద్యార్థుల సమస్యలపై స్పందన లేకపోతే ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి ఆందోళనకు సిద్ధమవుతుందని ఆయన హెచ్చరించారు.విద్యార్థులు ఎంతో ఆశతో చేరిన గురుకులం,నిర్లక్ష్యంతో కూలిపోకూడదని,ఇది ఒక్క పాఠశాల సమస్య కాదు, మొత్తం వ్యవస్థలోని లోపాల ప్రతిబింబం అని ఆకాష్ నాయక్ అన్నారు.








# వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు

- ఇప్పాయిపల్లి చెల్లాపూర్ పాఠశాలలలో వందేమాతరం గీతాలాపన

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** భారతదేశంలో మొట్ట మొదటగా ఏ సందర్భంలోనైనా ఆలపించే గీతం వందేమాతర గీతం అని,ఆ గీతానికి నేటికీ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కుల్కచర్ల మండలంలోని పలు పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల చేత వందేమాతర గీతాన్ని ఆలపించడం జరిగింది. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇప్పాయిపల్లిలో, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చెల్లాపూర్ వివిధ పాఠశాలలు శుక్రవారం ఉపాధ్యాయులు వందేమాతర గీతాన్ని విద్యార్థులచే ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో భారతీయులను ఏకతాటిపైకి తెచ్చిన ఈ గేయం గొప్పతనాన్ని చెల్లపూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలు ఆనంద్ కుమార్ విద్యార్థులకు వివరించారు. ఈ గేయాన్ని రచించిన వారు బంకింగ్ చంద్ర చటర్జీ అని వందేమాతర గీతం ప్రపంచంలోనే గుర్తిండిపోయే గీతముగా వారు రచించారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా చెల్లపూర్ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ కుల్కచర్ల మండలం ఉపాధ్యక్షులు కొండ అంజన్న పాఠశాల విద్యార్థి విద్యార్థినులకు పెన్సిల్లు,రిబ్బన్లు అందజేయడం జరిగింది. వారికి పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్, గ్రామ కార్యదర్శి రమాదేవి మేడం, మాజీ ఉపసర్పంచ్ పర్వతపురం వెంకటయ్య,మండల ఉపాధ్యక్షులు కొండ అంజన్న, బిజెపి పార్టీ బూత్ కమిటీ మెంబర్ కొండ కృష్ణన్న పాఠశాల ఉపాధ్యాయులు, రమేష్, దస్తయ్య విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# వెయ్యేళ్ళు వర్ధిల్లు

- పులిపాటి విద్యాసంస్థల అధినేత దంపతులకు తెలుగు రాష్ట్ర జనత విశేష్
- ఖమ్మం ఆర్యవైశ్యల ఆణిముత్యం డాక్టర్ పులిపాటి, పద్మప్రియల వివాహ మహోత్సవ సంబురం
- వాసవిమాత ముద్దు బిడ్డ పులిపాటికి అభిమానుల ఆత్మీయత శుభాకాంక్షల వెల్లువ






**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఆకలితో అలమటించే వారికి పట్టెడన్నం పెట్టి విద్యను అభ్యసించే వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ కష్టం ఉన్నచోట ఆ కష్టానికి తీర్చే మానవ రూపంలో ఉన్న దేవుడు అని నిరుపేదల మోములో వెలుగులు నింపుతూ లక్షలాదిమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేసి సమాజంలో సామాజిక తత్వవేత్తగా నిగర్విగా..సౌమ్యుడుగా రాజకీయనేతగా విద్యావేత్తగా స్వచ్ఛంద సేవా తత్పరుడిగా సేవా సంస్థల పేరుతో అనేక సేవా కార్యక్రమాలను ముమ్మరం చేస్తూ రాజకీయ సామాజిక ఆర్థిక రంగాలలో ఏమాత్రం తీసిపోని వారు ఉన్నారంటే వారే మన తెలంగాణ ముద్దుబిడ్డ. ఇంతకు వారెవరో చెప్పనే లేదు కదు. ఇంకెవరండి...మన డాక్టర్ పులిపాటి ప్రసాదే... నిరుపేద విద్యార్థుల మోముల్లో విద్యా కుసుమాలు పూయి%శీ%చిన మహోన్నత వ్యక్తి మన పులిపాటి.. ఆర్యవైశ్యుల ఆణిముత్యం కూడా ఈయనే.. ఇహ పర లోకాలలో పుణ్య ప్రాప్తి లభించాలని భావించే వ్యక్తిగా అన్నార్థులు తమ సహాయార్థం కోసం వచ్చిన వారికి అండగా సామాన్య ప్రజల సమస్యల పరిష్కారంలో అన్నగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ నిలుస్తున్నారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇంతకీ పులిపాటి ప్రసాద్ గురించి ప్రస్తావన ఎందుకు వస్తుందనే కదా మీ సందేహం.తన వివాహ మహోత్సవ వేడుక సందర్భంగా ఖమ్మం పురవీధులన్నీ సామాజిక సేవలలో అన్నదానాలు పండ్లు పంపిణీ.రక్త దాన కార్యక్రమాలు ఇతర వినోద కార్యక్రమాలు అంబరానంటాయి. డాక్టర్ పులిపాటి ప్రసాద్ - పద్మప్రియ వివాహ మహోత్సవ వేడుక సందర్భంగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కనకదుర్గ మాత ఆశీర్వచన దర్శనం కోసం వెళ్లగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆత్మీయులు, అభిమానులు ఆయన వివాహ మహోత్సవ వేడుక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తన విద్యా సంస్థల్లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులు సైతం తమ చైర్మన్, తమ విద్య సంస్థల అధినేత వెయ్యేళ్ళు వర్ధిల్లాలని వారు భగవంతుని ప్రార్థించారు.సామాజిక సేవల సందర్భాన్ని విద్యార్థులు కనులారా వీక్షించి ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్ లో ముమ్మరం చేయాలని తమ విద్యారంగం పట్ల ఉన్నత ప్రమాణాలతో తమను అభివృద్ధి వైపు నడిపించే విధంగా కృషి చేయాలని తమ చైర్మన్ డాక్టర్ పులిపాటి ప్రసాద్ పద్మప్రియలు ఆయు రారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వెలసిల్లాలని విద్యార్థులు సైతం భగవంతుని కోరుకున్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డు ప్రాంతంలో గల పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ లో తన అభిమానులు విద్యార్థులు ఉద్యోగ అధికారులు ఉద్యోగులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి తన బాస్ చల్లంగా ఉండాలంటూ ఆశీర్వచనాలు దీవెనలు ప్రార్థనలతో



పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ ప్రాంగణం మురిసిపోయింది. పులిపాటి ప్రసాద్ విద్యాసంస్థల అధినేత ఖమ్మం పుర సమితి మహాత్మా గాంధీ ఫౌండేషన్ ఖమ్మం పౌరసమితి ఆధ్వర్యంలో పులిపాటి ప్రసాద్ పద్మప్రియ వివాహ మహోత్సవ వేడుకలు ఉదయం 8.30 నిమిషములకు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో ఘనంగా పూజలు జరిగి ఆశీర్వచనం పొంది కనకదుర్గా మాతా దీవెనలకోసం పయనమయ్యారు. ఉదయం 9.30 నిమిషములకు మామిళ్లగూడెం వినాయక ఆలయం లో ఆయన అభిమానులు పూజలు నిర్వహించారు 11.10 డా పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ నందు గల మాతృశ్రీ కావ్యా హాస్పిటల్ ప్రాంగణంలో గల పేషెంట్స్ కి పండ్లు పంపిణీ చేశారు.. 11.45నిమిషములకు %ఐతీ%. పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ నందు పౌరసమితి మహాత్మాగాంధీ పౌండేషన్ కార్యాలయం లో కేక్ కటింగ్ చేయించడం జరిగింది దానికి అధిథులుగా కూరాకుల నాగభూషణం సతీమణి తో ఆశీస్సులు అందించడం జరిగినది కొంకిమళ్ళ మృత్యుంజయరావు కొదుమూరు మోహన్ రావు వాసవి క్లబ్ మామిల్లగూడెం అధ్యక్షులు పుల్లారావు ఆర్యవైశ్య సంఘం కొదుమూరు భద్రయ్య, చెలపాటి నరసింహారావు, అరవింద కుమార్, కృష్ణ ప్రసాద్, ఐలయ్య తదితరులు హాజరయ్యారు. 12. 50 నిమిషములకు ముస్తఫా నగర్ నందు గల దుర్గాభవాని వృధశ్రమం నందు పోతినేని వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు జానిపాషా చక్రవర్తి ఖాసీం బి ఫార్మసి ప్రిన్సిపాల్ రామకృష్ణ పారామెడికల్ ప్రిన్సిపాల్ ప్రతాప్ బీఎస్సీ నర్సింగ్ ప్రిన్సిపాల్ శ్వేత మరియు పులిపాటి విద్యాసమస్థల నాన్ టీచింగ్ టీచింగ్ బృందం హాజరయ్యారు. 3.00 గంటలకు నిరుపేదలకు వస్త్ర దానం, సాయంత్రం 5 గంటలకు పులిపాటి గ్రూప్ ఆఫ్ ఇనిస్ట్యూట్ అడ్మిన్ ఆఫీసర్ నీరజ , ఇంచార్జ్ ప్రవణ్య ,చైతన్య ,మై హెూమ్ గోల్డ్ హాస్టల్ నందు విద్యార్థులకు అంత్యాక్షరి , ఆటల పోటీలు నిర్వహించి అనంతరం కేక్ కటింగ్ చేయించి విద్యార్థులకు రుచికరమైన భోజనం ఏర్పాటుచేశారు. పురస్కారాలు అవార్డులుడాక్టర్ పులిపాటికి అవార్డుల పంట ఇటీవల ఈసామాజిక సేవకుడికి జీ తెలుగు అచీవర్స్ అవార్డ్ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా పురస్కారం నటుడు రచయిత తనికెళ్ళ భరణి ప్లే బ్యాక్ వాద్యతలు చేపట్టడం వాటి రాజకీయాల్లో సింగర్ మంగ్లీ రికార్డ్ హెరీల్డింగ్ మౌంటెనీట్ కజావర్ పూర్ణ పాల్గొన్నారు.

### సేవలకు ఉత్తమ పురాస్కారాలెన్నో

కరోనా మహన్నది ప్రపంచాన్ని వణికించిన సమయంలో చ్యాక్ పులిపాటి ప్రసాద్ తెగువ మారి ప్రజలకు ఆపన్న హస్తం అందించారు. జిల్లా కోర్టులో న్యాయవాదులతో పాటు వందలాది నుంచి సరుపేద ప్రజానీకానికి 18 లక్షలను వచ్చింది నిత్యావన విస్తువులు మందులను పంపిణీ చేశారు. అలాగే తను సర్సింగ్, పారా మెడికల్ కళాశాలల్లో చదువుతున్న 71 నుండి నిరుపేద పిల్లలకు వారి ఆర్థిక స్థితిని బట్టి రాయితీ విధానం మేర ఫీజులను తగ్గించరం. మినహాయించడం ద్వారా తల్లిదండ్రుల మన్ననలు పొందారు. రాజకీయ అరంగేట్రం చేసిన తొమనాళ్లలో తెలుగుదేశం పార్టీలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్న పులిపాటికి కాంగ్రెస్ సర్వారు పదవి కట్టబెట్టడం సాధారణ విషయమేమీ కాదు కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో రాష్ట్ర ప్రజల విజ్ఞప్తుల మేరకు మద్యపాన సన్ని అమలులోకి తేవాల్సి వచ్చింది. ఇలాంటి గురుతర బాధ్యతను మోసేందుకు వావిలాల గోపాలకృష్ణయ్యరు రాష్ట్ర మద్యపాన నిషేధ కమిటీకి వైనన్ గా విద్యార నియమించింది. క్రీరామమూర్తిని రాష్ట్ర కన్వీనర్ ఎంపిక వేయగా ఖమ్మం జిల్లాలో గురుతర బాధ్యతను మోసే అవకాటు వారు తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఉన్న పులిపాటి ప్రసాద్ కు దక్కింది.

**దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయంలోనే గుర్తింపు తెచ్చుకున్న ఖమ్మం డాక్టర్. పులిపాటి.**

సందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా చేసిన కాలంలో ఎన్టీఆర్ యువ సేవ సంఘం లో పని చేసి అత్యుత్తమ ఫలితాలు మన పులిపాటికి దక్కాయి. సాక్షాత్తు ముఖ్యమంత్రి పేషీలో ఉన్న ఎన్టీఆర్ భద్రతా మండలికి చైర్మెన్ గా వ్యవహరించగా నూనూగు మీసాల ప్రాయంలో పులిపాటి ప్రసాద్ డైరెక్టర్ గా వ్యవహరించాడు. శాసనసభ స్పీకర్ చేస్తున్న శ్రీపాదరావు యనమల రామకృష్ణుడుని జిల్లాకు రప్పించి వారి ద్వారా వినియోగదారుల సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి ప్రతిపక్షాలను సైతం ముక్కున వేలేసుకునేలా చేసిన ఘనత పులిపాటి సొంతం. అప్పటి జిల్లా కలెక్టర్. జిల్లా జడ్డలను ఈ మహోన్నత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేశారు. అన్న జాగృతి సంస్థ పేరట ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం పులిపాటి చేసిన కృషికి అద్భుతమైన గుర్తింపు లభించింది.

# సరికొత్త విధానంతో మోకాల నొప్పులకు శాస్త్ర చికిత్స రోబోటిక్ సర్జరీ ద్వారానే సాధ్యం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ డాక్టర్ సునీల్ దాచేపల్లి మాట్లాడుతూ... మోకాలు మార్పిడి అనేది ఇప్పుడు కామన్ అయిందని , ఫిజియోథెరపీ చేపిస్తే బాగా నొప్పులు మరియు బెడ్ రెస్ట్ తీసుకోవాలని , నెలలు తరబడి ట్రీట్మెంట్ చేయించుకున్న తర్వాతకూడా ఫెయిల్ అయ్యే అవకాశాలు ఉంటాయని ప్రజలలో చాలామందికి ఎన్నో అపోహలు , ఎన్నో భయాలు ఉన్నాయి . ఇప్పుడు నిజంగా చెప్పాలంటే మోకాలు మార్పిడి అనేది విజయవంతమైన ఆపరేషన్ అని అన్నారు . మోకాల నొప్పులకు ట్రీట్మెంట్ చేసుకున్న తర్వాత చాలామందికి నొప్పి రిలీఫ్ వచ్చి నార్మల్ లైఫ్ లాగానే తమ పనులు తమ చేసుకుంటున్నారు . ప్రపంచంలోనే ప్రతి సంవత్సరం లక్షల్లో మోకాల నొప్పుల ఆపరేషన్లు అవుతున్నాయి .మోకాలు మార్పిడి చేసుకోవడం ద్వారా చాలా లాభాలు ఉన్నాయని నొప్పులు తగ్గిపోయి రిలీఫ్ గా ఉంటారు . అనవసరంగా నొప్పుల మందులు వాడకుండా కిడ్నీలు కాపాడుకోవచ్చు . బ్రతికినంత కాలం వాళ్ళ కాల మీద వాలే నడవచ్చు . మోకాలు నొప్పి వచ్చాక మెడికల్ ఫిట్నెస్ , ఫిజికల్ ఫిట్నెస్ లేకపోతే ఆపరేషన్ చేయడం కుదరదు . జీవితాంత కాలం మంచం మీదనే ఉండాల్సి వస్తది . ఇప్పుడు లేటెస్ట్ అప్డేట్ ఏందంటే రోబోటిక్ సర్జరీ . ఇది ప్రస్తుతం చేసే మోకాల మార్పిడి కంటే ఆధునిక పద్ధతి . నడిచేటప్పుడు అడుగులు ఒకటి లేదా రెండు డిగ్రీల తేడాలు వేస్తే తొందరగా మోకాళ్ళ చిప్పలు అరిగిపోతాయి . రోబోటిక్ సర్జరీ ద్వారా అయితే ఒకటి




లేదా రెండు డిగ్రీల తేడాలలో అడుగులు వేస్తే చిప్పలు అరగవు తేడా రాకుండా ఉంటుంది . కొత్త చిప్పలు ఎక్కువ రోజులు మనకు సుమారు 30 నుండి 35 సంవత్సరాలు వరకు రావచ్చు . రోబోటిక్ సర్జరీకి చేసే గాయం చిన్నగా ఉంటుంది , నొప్పి తక్కువ ఉంటుంది , లోపల కట్ చేసేది కూడా తక్కువగా ఉంటుంది . తొందరగా నడవడం జరుగుతుంది . రోబోటిక్ సర్జరీ చేసిన నాలుగు గంటల నుండే నడవవచ్చు . రెండు నుండి మూడు రోజుల్లో హాస్పిటల్ నుంచి డిశ్చార్జి అయ్యి వెళ్లిపోవచ్చు . ఫిజియోథెరపీ చేసే సమయంలో నొప్పులు తక్కువగా ఉంటాయి , ఆ తర్వాత క్రింద కూర్చోలేము అని పేర్కొన్నారు . కావున సరికొత్త విధానంతో మోకాల నొప్పులకు శాస్త్ర చికిత్స రోబోటిక్ సర్జరీ ద్వారానే సాధ్యం అని అన్నారు .

# పత్తి దళారుల జాబితా సిద్ధం చేయాలని ఆదేశించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

- **అకాల వర్షాలకు రైతులు తీవ్ర నష్టపోయారు... ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిలి**
- **నియోజకవర్గంలో పత్తికి అత్యధిక నష్టం**
- **రైతులను ఆదుకోవాలని కలెక్టర్ ను కోరిన ఎంఎల్ఏ**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** అకాల వర్షాల ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు..మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పత్తి రైతులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా..వెంటనే కలెక్టర్ ఇలా త్రిపాఠి తో చరవాణి ద్వారా మాట్లాడారు..మునుగోడు నియోజకవర్గంలో అత్యధికంగా పత్తిని పండిస్తున్నారని,అకాల వర్షాల వల్ల 50 శాతానికి పైగా పత్తి దెబ్బ తినడం జరిగిందన్నారు..12 నుండి 7 క్వింటాల వరకు మాత్రమే కొనుగోలు చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు..వీలైనంత త్వరగా సీసీఐ అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.లైసెన్సు



లేకుండా దళారులు రైతుల వద్ద పత్తి కొనుగోలు చేస్తున్నారంటూ మునుగోడు మండలములో దళారుల ఎంతమంది పత్తి కొనుగోలు చేస్తున్నారో జాబితాను సిద్ధం చేయాలని పోలీసులను ఆదేశించారు..

# భీమ లింగాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు నిధులు కేటాయించాలి

- **భీమ లింగం వద్ద శివ లింగం వరకు వెళ్లేందుకు నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి**
- **సిపిఎం డిమాండ్**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం,వద్ద ఉన్నటువంటి భీమ లింగంను పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం వెంటనే తగిన నిధులు కేటాయించాలని, ప్రస్తుత భీమ లింగం బ్రిడ్జి పై ఐ లెవెల్ బ్రిడ్జి వెంటనే నిర్మాణం చేపట్టి శివలింగం వరకు వెళ్లేందుకు నూతన బ్రిడ్జిని నిర్మాణం చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం శివలింగం వరకు వెళ్లేందుకు గ్రామస్తులు చందాలు వేసుకొని ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి పునర్జీవన కార్యక్రమం పేరుతో సంగెం గ్రామానికి వచ్చి సంవత్సరం గడుస్తున్నదని నేటి వరకు భీమలింగం వద్ద ఎలాంటి పనులు చేపట్ట లేకపోయారని అన్నారు. భీమ లింగానికి హై లెవెల్ బ్రిడ్జిని మంజూరు చేశామని ప్రకటన తప్ప ఎలాంటి కార్యచరణ ప్రకటించలేకపోయారని అన్నారు,ఇటీవల జరిగిన కార్తీక పౌర్ణమి ఉత్సవాల పేరుతో గ్రామస్తులు చెందాలను సేకరించి శివలింగానికి వెళ్లేందుకు తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేసుకున్నారన్నారు, నిత్యం అనేకమంది ప్రజలు భీమలింగం, శివలింగాలను చూడడానికి రాకపోకలు కొనసాగిస్తున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి భీమ లింగం ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం శాఖ కార్యదర్శి భీమనబోయిన జంగయ్య,నాయకులు దొడ్డి బిక్షపతి,వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# పర్వేద గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మూడు సంచుల సిమెంట్ ఉచితం



**శంకర్ పల్లి నవంబర్ 07:** శుక్రవారం పర్వేద గ్రామపంచాయతీలో గ్రామ సెక్రటరీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో వెంకయ్య గౌడ్ , హాజరయ్యారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరు తొందరగా నిర్మాణాలు చేపట్టాలని కోరారు. మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణం కోసం తన వంతు సహాయంగా ప్రతి లబ్ధిదారునికి 25 సంచుల సిమెంట్ ఉచితంగా అందిస్తానని తెలిపారు. అదే విధంగా రెండవ దశలో కొత్తగా 16 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు ఎంపీడీవో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్ , మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి , గ్రామ పెద్దలు, మాజీ వార్డు మెంబర్లు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఆయన చేసిన ఎనలేని మంచి పనులు చూసి అభినందించారు.

# స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ బీసీ జేఏసీ కన్వీనర్ గా

- **మాజీ పిఏసి చైర్మన్ గట్టు రమేష్ గౌడ్**

**స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 07(క్రైమ్ మిర్రర్):** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ స్థాయి బీసీ జేఏసీ నాయకుల సమావేశం నియోజకవర్గ కేంద్రం గౌడ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి బిసిసంక్షేమసంఘం రాష్ట్ర నాయకులు, గాండ్ల దేవెంజర్, జిల్లా నాయకులు గడ్డం రాజు, కన్నబోయిన రవి యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ జేఏసీ అధ్యక్షులు, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆదేశానుసారం, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ స్థాయి కమిటిని ఎన్నుకోవటం జరిగింది. నియెజకవర్గ కన్వీనర్ గా గట్టు రమేష్ గౌడ్ ఎక్స్ పిఏసి చైర్మన్, కో కన్వీనర్ గా పెసరు సారయ్య ముదిరాజ్,అంబటి కిషన్ రాజు, పొన్న శ్రీనివాస్ జేఏసీ, గట్టు శ్రీను బంగ్లా,మేకల మల్లేష్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాబోయే రోజులు బీసీలకు విద్య ఉద్యోగ ఉపాధి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధించేవరకు పోరాటం చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది.

